# బంధం

శైలజామిత్ర

సమయం తెల్లవారు జాము నాలుగు గంటలు. ఇంకా ఏ స్వార్థం నిద్ర లేవలేదు. ప్రకృతి కూడా ఎంతో ప్రశాంతంగా విశ్రాంతి తీసుకుంటోంది. రోడ్లన్నీ పగలంతా వాహనాల తొక్కిడికి అలసిపోయాయేమొ.., గాఢంగా నిద్ర పోతూ వుండుండి చిన్న చిన్న అలికిడికి ఉలిక్కిపడి నిద్ర లేస్తోంది. సూర్య కాంతి తాలూకు నులివెచ్చని తాలూకు కిరణాల తాకిడి వలనేమొ..., పక్షులన్నీ తమ విధినిర్వహణకై ఏ మాత్రం విసుగు లేకుండా బయలుదేరే తీరు క్రమశిక్షణంతా వీటి వరకే పరిమితమయిందా అనిపిస్తోంది, వీధిలో ఒకటీ అరా చప్పుళ్లు, సన్నగా ఆకుల కదలిక లాంటి ప్రశాంతమయిన వాతావరణంలో వున్నా ఆదినారాయణ తనకున్న చిన్న ఇంటి ముందు గదిలో వాలుకుర్చీ వేసుకుని కూర్చున్నా, మనసు మాత్రం ఎంతో వేడిగా, బాధగా వుంది.


ప్రపంచంలో ఎవ్వరికీ రాని కష్టం తనకే వచ్చిన రీతిలో ఆదినారాయణ భార్య సావిత్రమ్మ వుంది. ఉండి వుండి వారి కన్నీటిని ఆపే ప్రయత్నం కూడా చేసే స్థితిలో లేరు. ఒకరినొకరు ఓదార్చుకునే స్థితిలో అంత కన్నా లేరు, అసలు ఈ బాధ ఎవరూ తీర్చేలేరు. అంతలో...

ఒరేయ్, నాగాయణా, కాస్త మంచినీళ్లయినా తాగరా.. అంటూ తోబుట్టువు చెబుతూనే వున్నా పలకటం లేదు, నిజమే అది పలికే స్తితి కాదు. చెట్టంత కొడుకు యాక్సిడెంట్‌లో పోవడం అంటే తల్లిదండ్రులకు ఇంత కంటే శిక్ష వేరే వుంటుందా? అంటూ ఇంకా తన ప్రాణాల్ని అరచేతిలో పెట్టుకున్న ఆదినారాయణ, తల్లీకొడుకుల్ని పట్టుకుని వలవలా ఏడుస్తున్నా ఎవరూ తీర్చలేని ఆవేదన అది. ఇంకాస్సేపటిలో కొడుకు నిర్జీవమయిన శరీరం ఇంటికి రావటం తలచుకుంటూంటే తల్లి పడే ఆవేదనకు భాష లేదు. తెలిపే ఆవేదనకు అక్షరాలు లేవు బహూశా వారి బాధను తీర్చడం ఆ సృష్టికర్త వల్ల కూడా కాదేమో..

అన్నం తిననంటే ఆటలతో పాటలతో మురిపించి అన్నం తినిపించిన ఆ కన్నతల్లి చేతులు, బడికి వెళ్లనంటూ మారాం చేస్తుంటే భయపెట్టో, బతిమాలి మరీ కొడుకు తన కన్నా ఎంతో ఎదగాలని తనకున్నా లేకున్నా ఉన్నదానిలో వున్నదంతా పెట్టి చదివించిన ఆ తండ్రి హృదయం .. నిన్నటి దాకా కొడుకు ప్రయోజకుడయ్యాడని, రేపో మాపో తనను ఆదుకుంటారని ఆశిస్తున్న ఆ తల్లితండ్రులకు నేడు నిర్జీవంగా కన్నబిడ్డ ఒక శరీరంతో మాత్రమే రావడం ఎంత దారుణం? అక్కడి వాతావరణం అంతా ఒక్కసారిగా ఏడుపులతో, మార్మోగిపోయింది, ఎంత ఏడిస్తే ఏం లాభం పోయిన ప్రాణం తిరిగి రాదు కదా, అని అందరికీ తెలుసు. కానీ పేగు తెంచుకు పుట్టిన బిడ్డ తన ముందే ఇలా తనను వదిలి వెళ్లిపోవడం మూలంగా కలిగే బాధ ఎన్ని కన్నీటి బొట్లు రాల్చితే తెలుస్తుంది? ఎన్ని జన్మలు ఎత్తితే అర్థం అవుతుంది? కడివెడు కన్నీళ్లు కార్చినా ఆ కన్నీటి తడి పోయిన ఆ శరీరానికి తగలదన్న విషయం ఆ దంపతులకు తెలియదా? తెలిసినా వస్తున్న ఆ కన్నీరు వాస్తవాలను గమనించే పరిస్థితిలో లేదు కదా! ఇలా ఎన్ని అనుకున్నా, జరగాల్సిన పనులు చేయడంలో ఆ సృష్టికర్త నిర్దాక్షిణ్యంగానే వుంటాడని ఇలాంటపుడే అనిపిస్తుంది. శరీరంలో ఏ భాగానికి దెబ్బ తగిలినా తగ్గిపోతుంది. కానీ గుండెకు తగిలిన గాయం తగ్గాలంటే ఒక జీవితకాలం పడుతుందేమో, ఆ విషయంలో ఆ దంపతుల గుండెలు ఎంతగా ఆవేదన చెందుతున్నాయో తెలపడానికి ప్రత్యేకపదజాలం లేదు.

0000

అంతా నిశ్శబ్దం.. పలకరింపులూ, పరామర్శలూ, నిట్టూర్పులూ, జాలిగొలిపే వారూ ఒక్కొక్కరుగా దూరం అవుతున్నారు. ఆ దంపతులకు దుఃఖం మరింతగా చేరువ అవుతోంది. ఆ కొడుకు దూరం అయి మరింత వారి హృదయాలకు దగ్గరయ్యాడు. కానీ వీరిరువురూ బతికున్న శవాలుగా మిగిలిపోయారు. సంతోషానికి పదిమందీ చేరి ఆ సంతోషాన్ని సమానంగా అందరూ పంచుకోగలరే కానీ, ఎవరి దుఃఖం మాత్రం వారే అనుభవించాలి అనేది నిత్యసత్యం., అది గమనించే స్థితిలో వారు లేరు. వారిద్దరి మధ్య మౌనం రాజ్యమేలుతోంది. అంతలో...



"నారాయణా" అంటూ మూర్తి పిలుపు.

నారాయణ సమాధానం చెప్పే పరిస్థితిలో లేడు, అయినా తాను క్రుంగిపోయి భార్య సావిత్రమ్మను మరింత బాధకు దగ్గరగా చేయాలేమోనని కాస్త ఓ ధైర్యం నటిస్తూ, "రావోయ్ మూర్తీ, ఇదేనా రావడం, అందరూ బాగున్నారా? అంటూ పలకరించాడు.

"ఏ బాగులే నారాయణా., నిన్నీ స్థితిలో వుంచిన ఆ భగవంతుడ్ని అనాలని వుంది. అయినా నువ్వేం పాపం చేశావురా. ఇంత శిక్షను అనుభవిస్తున్నావు?" అని పూర్తి కాకుండానే ఒక చేత్తో నోటిని మూస్తూ, భార్య సావిత్రి రావడాన్ని సైగతో చూపి వారించాడు.

శోకాన్ని మాత్రమే తాగుతున్న సావిత్రిని చూస్తుంటే గుండె తరుక్కుపోయింది మూర్తికి. ఎప్పుడొచ్చినా నిండుగా పలకరించి తన కొడుక్కు ఏదయినా సంబంధం చూడమంటూ చెప్పే సావిత్రి, ఈ రోజు ఇలా శోకదేవతలా నిలబడటం చూస్తుంటే ఏం మాట్లాడాలో తెలియక మౌనంగా వుండిపోయాడు. పలకరిస్తే మరింత బాధ తప్ప ఏముంటుందని అనుకున్నాడేమో., అలా చూస్తూ వుండిపోయాడు. జీవితం మరీ ఇంతలా వుంటుందంటే మొదటిసారిగా మూర్తికి భయం వేస్తోంది. మెల్లగా ఆ భయంకరమయిన నిశ్శబ్దాన్ని ఛేదిస్తూ., ఏదో మరిచిపోయినట్లు నటిస్తూ నారాయణే ముందుగా "ఏం మూర్తీ, మన భాస్కర్‌కు ఈ ఏడాది ఆ ప్రమోషన్ ఏదో రావాలని అన్నావు కదా, అది వచ్చిందా" అంటూ అడిగాడు ఎంతో సర్వసాధారణంగా.

"ఆ వచ్చింది. అయినా ఏం వచ్చినా ఏముందిలే," అన్నాడు ఎంతో బాధగా నుదుటిపై చేతిని రుద్దుకుంటూ., మూర్తి.

"అదేం, వాడికి ప్రమోషన్ వస్తే గానీ మా కష్టాలు తీరవు అన్నావుగా, మరి ఈ రోజేంటి ఇలా?" అడిగాడు నవ్వు నటిస్తూ, నారాయణ.

"నిజమే, కానీ.. ఎన్నో మనం అనుకుంటాం., అన్నీ జరుగుతాయా? అబ్బాయికి ప్రమోషన్ వస్తే క్వార్టర్స్ వస్తాయి.. దాంతో మనకు అద్దె కట్టే అవసరం వుండదని ఎంతో అనుకున్నారా కానీ," అంటూ ఆగాడు ఏదో చెప్పలేక పోతున్నట్లు.

విషయం అర్థం అయ్యి లేనట్లుండేసరికి నారాయణకు ఆశ్చర్యం వేసి "అదేంట్రా.., అలా నాన్చుతావు, అసలు విషయం ఏంటో చెప్పు. ఇందులో నా దగ్గర దాచాల్సినదేముంది?" అంటూ రెట్టించాడు నారాయణ, చనువుగా భుజంపై చెయ్యి వేస్తూ.

"నిజమే నీ దగ్గర దాచేదేముంది? నా కొడుకు ప్రదీప్ మొన్నటి దాకా నన్ను

ప్రమోషన్ వస్తే నాకు ఎలా విశ్రాంతి నిస్తాడో చెప్పి మాకు ఎంతో ఆశలు కల్గించాడు. కానీ నిన్న వాడి మాటలలో తెలిసిందేమిటంటే, వాడి భార్య అంటే నా కోడలికి నేను, మీ చెల్లెలు కస్తూరి రావడం ఇష్టంలేదట., అందుకని ఎక్కడున్నా వాడు సగం అద్దె కడతాడట. అదీ వాడి భార్యకు తెలియకుండా. ఆ మాట వినేసరికి కస్తూరికి కంటి మీద కునుకులేదు. కని పెంచి పెద్ద చేసిన వాడికి మన కంటే నిన్న వచ్చిన కోడలు ఎక్కువైపోయిందా అని ఒకటే ఏడుపు., ఏం చేద్దాం. వాడు బాగుండాలనే కదా పెళ్లి చేసింది. ఇక వాళ్లు ఎలా వున్నా, మనం చూస్తూ సంతోషించాలే తప్ప ఎంత ఏడ్చినా ఏం లాభమే అని ఎంతగా ఓదార్చినా తను వినటం లేదు. అలాగని ఏదయినా అంటే మిమ్మల్ని మేం కనమన్నామా అనే రోజులివి. ఏదో వాడి వుద్దేశ్యం వాడు చెప్పాడు. నాకంటావా ఏదో అయిదువేల దాకా పెన్షన్ వస్తుంది. ఏదో తింటాం. ఏదో బతుకుతాం., అంతే," అనే మాట పూర్తి కాకుండానే ఆశ్చర్యంగా సావిత్రి కల్పించుకుని, "అదేంటి అన్నయ్య గారూ, రేపేదయినా ఒంట్లో బాగోకపోతే ఎవరూ చూస్తారు? ఈ వయసులో మిమ్మల్ని ఒంటరిగా వుంచడం అంత న్యాయం కాదు. పైగా కస్తూరికి ఒళ్లు అంత మంచిది కాదు తను పని చేసుకోలేదు. పాపం.. ఎంతగా బాధ పడుతోందో.. అయినా కస్తూరి అన్న దాంట్లో తప్పేముందని? కొడుకు తనని చూస్తాడని ఎంతో ఆశలు పెట్టుకుంటారు కదా.. ఎవరైనా, ఈ కాలం పిల్లల్ని నమ్మడం అంటే కష్టమే..." అంది యథాలాపంగా సావిత్రి.

ఆ మాటలకు భర్తగా నారాయణ, మూర్తి ఇద్దరూ ఆశ్చర్యపడినా పైకి కనబడనీయ లేదు. సావిత్రి తన ధోరణిలో ఏదో చెప్పుకుంటూ పోతోంది. పిల్లలూ వారి తీరును గూర్చి బాధపడుతూనే వుంది. మెల్లగా ఆ ధోరణిలోనే మాట కలుపుతూ, నారాయణ కూడా మరింతగా మూర్తి కూతురు గూర్చి ఆరా తీయటం మొదలెట్టారు. మరి పద్మ ఎలావుంది? అంటూ.

"ఏం పద్మ లేరా ఎంత యినా వేరింటి కోడలు, ఆడపిల్లలు ఎంత చదువుకున్నా, ఎంతగా పుట్టింటి ప్రేమను పొందినా, పెళ్లయితే మాత్రం పూర్తిగా ఆ ఇంటి పిల్లలు అయిపోతారు. అనిపించినపుడల్లా ఆడపిల్లలమీద ఆశలు పెట్టుకోవాలంటే కాస్త భయంగా ఉంటుంది" అన్నాడు నిరుత్సాహంగా.

ఆ మాటలు విన్న నారాయణ "అదేంటి పద్మ అలాంటిది కాదు. మొన్ననే నాకు ఫోను చేసింది అంకుల్ మా వారికి ఈ మధ్యే ఢిల్లీ ట్రాన్స్‌ఫర్ అయిందని... నువ్వు ఇక్కడికి వస్తే తప్పకుండా తన ఇంట్లోనే దిగాలని కూడా చెప్పింది."

"నిజమే అంటుంది ఎందుకు అనదు నువ్వు నాన్నవి కావుగా... అంకుల్ అయి తప్పించుకున్నావు. ఇంతకీ వాళ్లాయనకు ట్రాన్స్‌ఫర్ ఎలా అయిందో కూడా చెప్పిందా?" అన్నాడు కాస్త చిరాగ్గా మూర్తి.

"ఏమయిందిరా. ఇంతకీ ఏం జరిగిందో చెప్పకుండా, నువ్వలా అనడం ఏమీ బాగోలేదు." అన్నాడు నారాయణ, పక్కనే వున్న పేపరుతో విసురుకుంటూ.

"ఏముంది? నీకు తెలుసు కదా నా అల్లుడు, వాళ్ల అమ్మ నాన్న ఇద్దరూ, ఢిల్లీలో వుంటారని, అక్కడికి వెళ్లిపోవాలని అతనికి వుందో లేదో తెలియదు కానీ, మా పద్మకు మాత్రం అక్కడకు వెళ్లిపోవాలని అనిపించిందేమో తన మాటల ద్వారానే వాళ్ల అమ్మతోనే అందట. కానీ అది బయటపడనీకుండా, వాళ్లాయనకు తన అమ్మ, నాన్న దగ్గరకు వెళ్లాలని వుందని వున్న పళాన అక్కడికి ట్రాన్స్‌ఫర్ అవ్వాలంటే రెండు లక్షలయినా ఖర్చు అవుతుందని చెప్పి నాతోనే ఆ పనీ చేయించుకుంది. నాకు ఆ విషయం తెలిసినా నేనేమీ అనలేదు ఎందుకంటే అది నా కళ్ల ముందు నుండి వెళ్లిపోతున్నా, ఎక్కడున్నా బావుండాలనే నా ఆశ. అంతే. అయినా ఏదో బాధ. కస్తూరి అన్నట్లు కనీ పెంచీ పిల్లలనుంచి ఏ విధమయిన డబ్బు, ఖరీదయిన జీవితాన్ని ఎన్నడూ ఆశించము. కేవలం వారినుంచి కాస్తంత ప్రేమ అంతే., అది కూడా స్వార్థంగా మారిపోతే ప్రపంచంలో ఎవరిని నమ్మాలో తెలియని పరిస్థితి ఏర్పడుతోంది" అన్నాడు మూర్తి ఒకింత బాధ ధ్వనించే ధోరణిలో.


"ఊరుకోరా. నీకు అన్నీ నెగిటివ్‌గా తీసుకుని ఆలోచించడం అలవాటయిపోయింది. పిల్లలు ఎక్కడున్నా సుఖంగా వుంటే చాలు. అందూ ఆడపిల్ల వారి అత్తవారి పట్ల అంత శ్రద్ధ చూపుతోంది అంటే. నిజంగా అది సంతోషించదగ్గ విషయం అన్నాడు నారాయణ.

"అది నిజమే., అనుకో కానీ, నువ్వు నీకున్న ఒక ఆడపిల్లను, చెట్టంతగా ఎదిగిన కొడుకును నిర్దాక్షిణ్యంగా పోగొట్టుకున్నావు. కానీ నాకు వున్నా ఎవరూ లేనివాడనే అయ్యాను. ఇక నీకూ నాకు తేడా ఏంటి చెప్పు. వుండి వుంటే వాళ్లు ఏదో వుద్ధరించేవారనే ఊహ చాలు మనల్ని జీవితాంతం సుఖంగా వుంచడానికి, కానీ నా పరిస్థితి ఏంటి చెప్పు? అందుకే పిల్లల్ని మనం కంటాం కానీ వారి తలరాతల్ని కనలేం కదా. ఏదో పనివుండి పుట్టారు. వారి పని అయిపోయింది వెళ్లిపోయారు. అంత మాత్రాన బాధ వుండదనటం లేదు. తప్పకుండా బాధ వుంటుంది. అలాగని బాధ పడుతూ కూర్చుంటే వారు తిరిగి రారు కదా. ఈ ప్రపంచంలో ప్రతి మనిషి పుట్టుకతోనే అనాథ. అందరూ మన కోసం వున్నారనుకోవడం కేవలం మాయ అంతే" అన్నాడు మూర్తి ముఖానికి పట్టిన చెమటను తుడుచుకుంటూ.,

ఆ మాటలకు గుండె బరువెక్కిపోగా, నారాయణ, ఒక కంటితో తన భార్య సావిత్రిని గమనిస్తూనే వున్నాడు. తాను ఎంతో శ్రద్ధగా గమనిస్తూనే ఉంది.

ఏ నిమిషంలో తానెలా ప్రతిస్పందిస్తుందో అర్థం కాని పరిస్థితిలో అక్కడి వాతావరణం మార్చాలని వుద్దేశ్యంతో "సావిత్రీ, సరే మూర్తి ఎంతో బాధలో వున్నట్టున్నాడు నువ్వెళ్లి మంచి కాఫీ పట్రా" అన్నాడు, నవ్వుతూ, యథాలాపంగా.

మరి ఏ మంత్రం ఎలా పని చేసిందో తెలి



# ఆకాశం అంతరించదు

శ్రీ యక్కలూరి శ్రీరాములుగారు కవిగా 'రంజని కుందుర్తి అవార్డు గెలుచుకున్న కవితా విజేత. ఈ పుస్తకంలో చోటు చేసుకున్నది కవి వ్రాసుకున్న 21 పేజీల పీఠిక. అనంతరం 31 పేజీల ఆకాశం అంతరించదు అనే దీర్ఘకవిత. ఎటువంటి భాషాభేషజాలకు పోకుండా, చక్కని సందర్భోచితమైన ముఖచిత్రంతో వెలువడ్డ చిన్న కవితాసంపుటి యిది. భావంలో పెద్దది, విషయంలో పెద్దది. పరిమాణంలో చిన్నదైనా అణుబాంబులాంటి ఆయుధంగా దీన్ని జనంలోకి వదిలారు శ్రీరాములు గారు.


ఈ పుస్తకమంతా చదివాక నాకు బాగా నచ్చినదొక అంశం. అదేమంటే నేడు సంస్థల గ్రూపులు, వ్యక్తిగత గ్రూపులు లేపుతున్న వైషమ్యాలు. అనంతపురం జిల్లాలో కవులూ, కథకులు ఎప్పుడూ ఎక్కువే! అక్కడివారిని నేను కూడా పరిశీలించా! పేరుకు విశ్వ విద్యాలయాల నంటిపెట్టుకుని తనకు నచ్చిన వాళ్లని ఆకాశానికెత్తెయ్యడం. మిగిలిన సమర్థులనసలు సోదిలోకే రాకుండా చెయ్యడం. ఏది యేమైనా శ్రీరాములు గారు పోరాటపటిమ మీద ఎంత కవిత్వం చెప్పినా బాగుంటుంది. రక్తి కడుతుంది.

ఒక చోట వీరు "ఆకురాలు కాలాన్ని చూసి ఇక పూలు పూయవని భ్రమపడకు" అంటూ హెచ్చరిస్తాడు. ఉప్పును గురించి కూడా మరో చోట (చూడు పుట 47) "ఉప్పు కూడా ఒకప్పుడు/నిప్పులా మండిన/ఆయుధమే!" నంటూ ఎలుగెత్తి చాటుతాడు. ఆకాశమంటేనే అంతు లేనిది. అటువంటి ఆకాశం ఎందుకు అంతరిస్తుందన్న సత్యాన్నే వీరు తన కవితాధార ద్వారా నొక్కి వక్కాణించారు. ప్రజాస్వామ్యదేశంలో ప్రజలకు రక్షణ కలిగించలేరు. వాళ్లకు మాత్రం అంటే ప్రజాప్రతినిధులైన నాయకులకు మాత్రం అంత సెక్యూరిటీ కావాలా అని—

"అదేం విచిత్రమో/పాలకు లెప్పుడూ తుపాకులమధ్యే జీవించడం
ఆయుధభాండాగారం/వారి దగ్గర మాత్రమే వుండడం
అణచివేతకు నిలువెత్తు నిదర్శనం
ఎంత సిగ్గులేని సన్నివేశం" అని ఎలుగెత్తి చెబుతాడు కవి.

పేరున్న కవుల చేత, మాటల సాముగరిడీల వాళ్ల చేత శ్రీరాములుగారు పీఠిక వ్రాయించకపోవడం ఆయన చేసిన మంచిపని. తన భావాల్ని, పాశ్చాత్యకవుల సుద్దుల్ని ఎంతో చక్కగా విశ్లేషిస్తూ ఆయన వ్రాసిన మున్నుడి ఈ గ్రంథానికి హై లైట్‌గా నిలుస్తుంది.

శ్రీరాములుగారు కవిగానే కాదు మంచి వ్యాసకర్తగా, సమీక్షకుడుగా తన దైన బాణీలో ఏ విషయాన్నైనా రాయగల సత్తాగల వ్యక్తని ఆయన ఈ చిన్ని ప్రయత్నం రుజువు చేస్తుంది. కవిత్వం గురించి వీరు మనిషి అంతరంగ ఆకాశాన్ని ఆవిష్కరించే అద్భుతప్రయోగశాల అని చెబుతారు.




**దీర్ఘకవిత**
**రచన: వై. శ్రీరాములు**
**వెల: రూ. 35,**
**పేజీలు: 54,**
**ప్రతులకు:**
**కవి పేర, 12—3—257,**
**6—క్రాస్—సాయినగర్,**
**అనంతపురం—515 001.**
**ఇంకా విశాలాంధ్ర,**
**ప్రజాశక్తి అన్ని బ్రాంచీలు.**

ఎన్నో జీవితసత్యాలను ఆవిష్కరించిన ఈ చిన్ని పుస్తకంలో ఎన్నో శతాబ్దాల భాషావైభోగం కనిపిస్తుంది. వానపాము భూమికి సారాన్నిస్తుంది. కవిత సమాజానికి చైతన్యాన్ని కలిగిస్తుందన్న పరమార్థాన్ని తన పీఠికలో నిరూపించారు కవి. నిత్యం కవిత్వాన్ని వీరు సమాదరించి, పఠించి, సారమెరిగినందువల్లే "బిందువంత పదంలో సింధువంత పరమార్థం" వుందని చాటుతారు.

శ్రీరాములుగారికి కవిగా ఎంతో ఉజ్జ్వల భవిష్యత్తు ఉన్నది.

**—డాక్టర్ మంతెన సత్యనారాయణరాజు**

---

యదు కానీ, మంత్రముగ్ధలా లేచి కాఫీ తెచ్చి చేతికి అందిస్తూ విచారవదనంతో వున్న మూర్తిని చూసి ఊరుకోండి అన్నయ్యగారూ., పిల్లల్ని పెంచి పెద్దవార్ని చేసి వారు బతకడానికో మార్గం చూపించారు. ఇక వాళ్లు మిమ్మల్ని చూసుకోవడం మాటెలా వున్నా వాళ్లు సంతోషంగా వుంటే చాలనుకోండి. మన బతుకు విషయం అంటారా అంతా ఆ పైవాడి దయ, అంతే" అంది కచ్చితంగా.

"సరే, నారాయణా, నువ్వే బాధల్లో వున్నావు. అది చాలదన్నట్లు నా బాధలు కూడా నీకే చెప్పాను, ఏమీ అనుకోకురా" అన్నాడు వెళ్లబోతూ మూర్తి.

"అంత మాటనకురా, నువ్వెంతో మంచి పని చేశావు., నా సావిత్రి ఈ లోకంలోకి వస్తుందని నేను కలలో కూడా అనుకోలేదురా, ఏది జరిగినా మన మంచికే జరుగుతుందని మాత్రం అనిపిస్తుంది" అన్నాడు చేయి అందిస్తూ, నారాయణ.

0 0 0 0

రాత్రంతా కలత నిద్రే అయ్యింది. ఆ దంపతులకు పిల్లలు పెరిగి పెద్దవారై మనకు మిగలకుండా పోయినందుకు బాధపడాలా లేక పిల్లలు వుండీ నిత్యం తల్లితండ్రుల్ని బాధించే పిల్లలున్నందుకు బాధపడాలా అర్థం కాని పరిస్థితిలో వున్నారు ఇద్దరూ, కానీ ఒక్కటి మాత్రం నిజం లేనిది వుంటే బావుండుననే కోరిక తప్పదు. వున్నా బాగోలేరనే బాధ తప్పదు. ఈ జీవితం ఏదో విధంగా బాధ పడాల్సిందే అదీ తప్పదు. ఇక మిగిలింది భార్యకు భర్త, భర్తకు భార్య అంతే. వారిలో కూడా ఎంత వరకు నిజం? అనేది కూడా నేడు ప్రశ్నే. ఎవరు ఎలా వున్నా, లేకున్నా నారాయణకు సావిత్రి వుందనేది నిజం, అలాగే సావిత్రికి నారాయణ తోడు అనేది నిజం, అనుకున్నారేమో నిశ్చింతగా ఒకరి వంక ఒకరు చూసుకుని నిశ్చింతగా నిద్ర పోయారు.

"అనుబంధం ఆత్మీయత అంతా ఒక బూటకం, ఆత్మతృప్తికై మనుషులు ఆడుకునే నాటకం, వింత నాటకం" అనే పాట నారాయణకు గుర్తు వస్తోంది.

నిర్లిప్తంగా పెదవులపై ఒక నవ్వు అలవోకగా కదిలింది, ఆ నవ్వులో విరక్తి ఉంది, తానేం కోల్పోలేదనే భావం ఉంది. •